
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 08 సెప్టెంబర్ 2025 పేజీలు : 14





4 లో..

### రక్తదానం ప్రాణదానంతో సమానం

## ఎస్ఆర్టిఆర్ఐతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఒప్పందం

2 లో..



విద్యార్థులు వృత్తి విద్యా నైపుణ్యాలను పెంపొందించుకోవడం కోసం దానికి అవసరమైన సాంకేతిక సహాయాన్నికి వీలుగా డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ తో గురువారం అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది.

# ట్రిపుల్ ఆర్ రద్దు కోసమైనా పోరాటానికి సిద్ధం

- దివిస్ కంపెనీ కోసమే రోడ్డు వంకర్లు తిరిగింది
- పదవులకు డబ్బులకు లొంగను ప్రజల కోసం పని చేస్తా
- నేను నాడు రాజీనామా చేసినందుకు మునుగోడుకు నిధులు వచ్చాయి
- ట్రిపులర్ భూ నిర్వాసితుల తో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం,**


సెప్టెంబర్ 07, (ప్రజాజ్యోతి) : త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల కోసం అవసరమైతే ప్రభుత్వంతో పోరాటానికి సిద్ధంగా ఉంటానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం భూనిర్వాసితుల సమావేశంలో రాజగోపాల్ రెడ్డి ...మిగతా 2లో

# 2 లక్షల 30 వేలు పలికిన గణనాధుని లడ్డు

### దక్కించుకున్న దివ్య డిజిటల్ స్టూడియోం అధినేత

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి**


గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా క్రాంతి యూత్ గణపయ్యకు తొమ్మిది రోజులు గణనాధుని ఘనమైన పూజల అందుకున్న లడ్డు ను రెండు లక్షల 30 వేలకు,ఎర్ర బోయిన సురేష్ దక్కించుకున్నారు,నందికొండ మునిసిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీలో క్రాంతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 23వ వినాయక నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఆదివారం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో 101 కేజీల వినాయకుడి లడ్డు ను స్థానిక దివ్య డిజిటల్ స్టూడియో అధినేత ఎర్ర బోయిన సురేష్ రెండు లక్షల 30 వేల రూపాయలకు దక్కించుకున్నారు.ఆదివారం నిర్వహించిన వినాయక విగ్రహ ఉత్సవాలలో భాగంగా నిమజ్జనా ఉత్సవంలో కాలనీవాసులు అధిక సంఖ్యలో హాజరై ఆధునిక,సాంప్రదాయ నృత్యాలతో ఆనందోత్సవాలతో పాల్గొన్నారు.అనంతరం వినాయక నిమజ్జనాన్ని పవిత్ర కృష్ణ నది కృష్ణమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు.



# నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరుగులు

- 14 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల
- ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 167,886 క్యూసెక్కులు
- కృష్ణమ్మ అందాలను తిలకిస్తున్న పర్యాటకులు

2 లో..



# ఎస్ఆర్టిఆర్ఐతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఒప్పందం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి)**

విద్యార్థులు వృత్తి విద్యా నైపుణ్యాలను పెంపొందించుకోవడం కోసం దానికి అవసరమైన సాంకేతిక సహాయాన్నికి వీలుగా డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ తో గురువారం అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఈ మేరకు వీసీ ఆచార్య ఘంటా చక్రపాణి, ఆ సంస్థ



చైర్మన్ కిషోర్ రెడ్డి సమక్షంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. యల్. విజయ కృష్ణా రెడ్డి, స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ హరి కృష్ణ అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం ప్రకారం దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన ద్వారా అందించే వృత్తి విద్యా కోర్సులను అంబేద్కర్ విశ్వవిద్యాలయ విద్యార్థులకు అందించేలా ఈ ఒప్పందం జరగిందని వెల్లడించారు. తద్వారా విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యాలు, పరిశ్రమ ఆధారిత శిక్షణ పొందుతారని, కోర్సు పూర్తి అయిన వెంటనే అటు ఉద్యోగ అవకాశాలతో పాటు ఇటు స్వయం ఉపాధి పొందొచ్చని వెల్లడించారు. విద్యార్థులకు ఉపాధి కల్పించేలా, చదువుతూనే సంపాదించుకునేలా పలు ప్రఖ్యాత సంస్థలతో అవగాహనా ఒప్పందాలు చేసుకుంటున్నట్లు వివరించారు. అలాగే కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో తమ సంస్థ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో కలిసి ఉపాధి కోర్సులను తెలంగాణా వ్యాప్తంగా విస్తరించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ప్రొ. పుష్పా చక్రపాణి, స్కిల్ డెవలప్మెంట్, ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ కో–ఆర్డినేటర్ ప్రొ. పల్లవీ కాబ్డే, ఈ.ఎం.ఆర్.ఆర్.సి. డైరెక్టర్ ప్రొ. రవీంద్రనాథ్ సోలమన్, పలు విభాగాల డైరెక్టర్లు ఆయా విభాగాల అధిపతులు, డీన్లు తదితరులు పాల్గొన్నారు.

# యువత ప్రవక్త అడుగుజాడల్లో నడవాలి .. డిఎస్పి కే శివరాం రెడ్డి

నల్గొండ సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి)

యువత ప్రవక్త అడుగుజాడల్లో నడిచి సమాజానికి సేవ చేయాలని నల్లగొండ డిఎస్పి కే శివరాం రెడ్డి సూచించారు. మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినం సందర్భంగా మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని నల్లగొండ వన్ టౌన్ సిఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డితో ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మిలాద్ కమిటీ ప్రతి ఏడాది దాదాపు 15 సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలు నిర్వహించి ఎన్నో ప్రమాదాల బారిన పడ్డ రోగులకు రక్తాన్ని అందించి రక్తదాతలుగా నిలుస్తున్నారని డిఎస్పి కమిటీ పై ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ట్రిపుల్ ఆర్ రద్దు కోసమైనా పోరాటానికి సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. ట్రిపులర్ రోడ్డు ఓఆర్ఆర్ చుట్టూ వస్తున్నదని, ఉత్తరభాగం రైతులు అలైన్మెంట్ మార్చాలని ఎన్నో పోరాటాలు చేసిన ఫలితం దక్కలేదన్నారు. కానీ చౌటుప్పల్ లోని దివిస్ కంపెనీ వల్లనే నేడు దక్షిణ భాగం రోడ్డు వంకర్లు తిరిగిందనీ అనుమానం వ్యక్తం చేశారు. తాను మంత్రి పదవికి, డబ్బులకు ఆశపడే వ్యక్తిని కానని ప్రజల కోసం ఏది చేయడానికైనా సిద్ధమేనని చెప్పారు. ఇటీవల లచ్చమ్మ గూడెం గ్రామంలో మాట్లాడినప్పుడు తనకు మంత్రి పదవి హామీ ఇచ్చిన మాటను గుర్తుచేసినట్లు తెలిపారు. తాను రాజీనామా చేసినందుకే మునుగోడుకు నిధులు, గట్టుప్పల మండల ఏర్పాటు, చండూరు రెవెన్యూ డివిజన్ గా మారిందని తాను ఎంతకైనా తెగించి పోరాడుతానని విషయం ప్రభుత్వానికి తెలుసునని తెలిపారు. తాను కాంగ్రెస్ లోకి వచ్చినప్పుడే మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చినట్లు మరోమారు గుర్తు చేశారు. పదవి వచ్చేవరకు తాను ఓపికతో ఎదురు చూస్తానని తెలిపారు. త్రిబుల్ ఆర్ నిర్వాసితులు కమిటీగా ఏర్పడాలని ప్రభుత్వంతో పోరాడాలని సూచించారు. తాను మీతో కలిసి అలైన్మెంట్ మార్చడానికి ప్రయత్నిస్తానని, మారని పక్షంలో మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇప్పించడానికి ప్రయత్నిస్తానని, అది కుదరకపోతే ట్రిపులర్ రద్దు చేయడానికి పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. తాను ప్రజల కోసం పనిచేస్తాను తప్ప మభ్యపెట్టడం తెలియదని రైతులకు వివరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చక్కని ఐలయ్య యాదవ్, మాజీ ఎంపీపీ లు గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, బుజ్జి నాయక్, మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, నాయకులు ఎండి అక్బర్ అలీ, మందుగుల బాలకృష్ణ, కుక్కల నరసింహ, ఏర్పుల సుదర్శన్, బిక్షపతి నాయక్, శ్రీను నాయక్, ఉప్పల లింగస్వామి, ఏపూరి సతీష్, మన్నే నర్సిరెడ్డి, దోనూరు జయపాల్ రెడ్డి, శ్రీరామ్ నాయక్, పర్సనగోని నరసింహ, జక్కిడి చంద్రారెడ్డి, భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.






## ఉచిత కంటి వైద్య శిబిరం

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే 7 సార్లు కంటి వైద్య శిబిరాలు నిర్వహించినట్లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. కంటి జబ్బులతో నియోజకవర్గంలో ఎవరూ బాధపడవద్దని అందుకే తమ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి ఫీనిక్స్ ఫౌండేషన్, శంకరా కంటి ఆసుపత్రి ద్వారా ఆపరేషన్లో నిర్వహిస్తున్నట్లు వివరించారు. మండల వ్యాప్తంగా వందలాదిమంది ఈ శిబిరానికి హాజరయ్యారు. అనంతరం కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం శంకుస్థాపన నిర్వహించారు. మోడల్ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరుగులు

**14 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల**

**ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 167,886 క్యూసెక్కులు**

**కృష్ణమ్మ అందాలను తిలకిస్తున్న పర్యాటకులు**

**నాగార్జున సాగర్ సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ కృష్ణ ప్రాజెక్టుల నుంచి వరద నీరు కొనసాగు తుండడంతో ఆదివారం సాయంత్రానికి వరద ప్రవాహం కొనసాగుతుంది ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్ అధికారులు 14 రేడియల్ క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర తెరిచి,14 గేట్ల ద్వారా 112,966, క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు,జూలై 27 న ప్రాజెక్టు గేట్లను ప్రారంభించారు,ఆగస్టు 7న రెండవసారి విడుదల చేశారు,మూడోసారి సెప్టెంబర్ 6 న ప్రాజెక్టు రెండు గేట్లను తెరవడంతో ప్రాజెక్టుకు జలకల సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590అడుగులు కాగా ప్రస్తుతం 589.70 అడుగులుగా ఉందిప్రాజెక్ట్ పూర్తిస్థాయి నిటి సామర్థ్యం312.0450 కాగాప్రస్తుతం నీటి సామర్థ్యం 311.1486,ఉంది. ప్రస్తుతం14 క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి 112966 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది. ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 167866,క్యూసెక్కుల నీరు కొనసాగుతుం ది.కుడి కాలువ ద్వారా,9,500,క్యూసెక్కులు ఎడమ కాలువ ద్వారా 8454 క్యూసెక్కులు,ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా34266 , ద్వారా2,400క్యూసెక్కులు, వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు గా కొనసాగుతుంది.

## సాగర్ లో పర్యాటకుల సందడి నెలకొంది

ఆదివారం సెలవు కావడంతో పర్యాటకుల సందడి నెలకొంది ఈ నేపథ్యంలో పర్యాటకులు,ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్ కేంద్రం వద్ద,కొత్త బ్రిడ్జి వద్ద,తెలంగాణ టూరిజం నిర్వహిస్తున్న బోటింగ్ పాయింట్ వద్ద,పర్యాటకులు జల సవ్వడి అందాలను చూడడానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**మునగాల సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో రోడ్డు దాటుతుండగా కూరగాయల వ్యాపారి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆదివారం ఉదయం సుమారు తొమ్మిది గంటల సమయంలో హెగ్లాస్ గాని పేట తండాకు చెందిన బానోతు సేవ్య (60) తన ఎలక్ట్రికల్ బైక్ పై కూరగాయలు తీసుకొని వచ్చి ముకుందాపురం గ్రామంలో అమ్ముకునేవాడు. రోజులు మాదిరిగానే ఆదివారం కూడా కూరగాయలు అమ్ముకొని తిరిగి తన గ్రామానికి వెళ్తూ నేషనల్ హైవే 65ను దాటుతుండగా హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళ్తున్న ఇన్నోవా క్రిష్ట కారు డ్రైవరు అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో సేవ్య నడుపుతున్న బైకును ఢీకొట్టగా సేవ్య రోడ్డుపై పడి తలకు మరియు మోకాళ్ళకు, వీపు వెనక బలమైన గాయాలు కావడంతో రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతదేహాన్ని అంబులెన్స్ సహాయంతో కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించి అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ తెలిపారు. మృతుడి మనుమడు అయిన బానోతు సాయి భరత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనదని అన్నారు.

# సైదేశ్వరరావు తీరుతో తెదేపాకు తీరని నష్టం

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):**

అనధికారికంగా సమావేశాలు నిర్వహిస్తున్న ముత్తినేని సైదేశ్వరరావు తీరుతో తెలుగుదేశం పార్టీకి తీరని నష్టం జరుగుతుందని ఆ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సైదేశ్వర రావు తీరును తీవ్రంగా ఖండించారు. రెండు సంవత్సరాల క్రితమే రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కమిటీలు అన్ని రద్దు చేయబడ్డాయని ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి మండల,జిల్లా, రాష్ట్ర కమిటీలు లేకపోయినా పార్టీ నియమా వాళికి విరుద్ధంగా కార్యకర్తలను తప్పుదోవ పట్టించి గందరగోళం సృష్టించడంతో పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందని హెచ్చరించారు. అనధికారిక సమావేశాలపై కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేసిన ప్రతిచోట ఎక్కువ స్థానాలు గెలుచుకునేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో వేమూరి సత్యనారాయణ, జనపనేని కృష్ణ,వేమూరి సురేష్,గోపి, పిడతల శ్రీను, బండ్ల



యాదయ్య, నెల్లూరి రవి, శ్రీనివాస్ గౌడ్ సైదా, వనపర్తి నాగేశ్వరరావు, వాత్సవ, లక్ష్మయ్య, వీరస్వామి, నాగరాజు, వీరబాబు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి





**ఆత్మకూర్ ఎం సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి)**

స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ అధ్యక్షతన ఆలేరు నియోజకవర్గ ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ నేతల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ అల్లూరి కృష్ణవేణి.మౌనిక హాజరు కావడం జరిగింది. నీలం పద్మ కృష్ణవేణి మాట్లాడుతూ ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కలంబ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా నెలవారి స్థాయి మరియు జిల్లా బ్లాక్ మండల గ్రామ బూత్ కమటీలు వేయాలని పూర్తిస్థాయిలో కార్యవర్గం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి మహిళకు వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం కొత్తగా పది లక్షలకు పైగా రేషన్ కార్డులు అందజేయడంతో పాటు సన్నబియ్యంతో పేదల కడుపు నింపుతున్న విషయాన్ని గర్వంగా ప్రచారం చేయాలని మహిళా కాంగ్రెస్ నేతలకు సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే దిశగా కష్టపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రేష్మ బేగం.వడ్డూరి మౌనిక జిల్లా జనరల్ సెక్రెటరీ తండ మంగమ్మ కొడిత్యాల పద్మ పాశం వినోద బ్లాక్ అద్యక్షులు మాధవి సిద్ది లక్ష్మి నాగలక్ష్మి అంజమ్మ జయశ్రీ అన్నెపు పద్మ జిల్లా కమిటీ మెంబర్స్ మండల కమిటీ మెంబెర్స్ పట్టణ కమిటీ మెంబర్స్ బూత్ కమిటీల మెంబర్స్ పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా మాడుగులపల్లి కస్తూర్బా పాఠశాల

## విద్యార్థినిలతో వంటపని, సమయానికి అందించని అల్పాహారం

## రెగ్యులర్ గా రాని ఎస్ ఓ

## బూతులతో రెచ్చిపోతున్న వర్కర్లు

## ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలంటున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



**మిర్యాలగూడ, 07,( ప్రజాజ్యోతి ):**

బాలికాసంపూర్ణ విద్యా లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు కొందరు పర్యవేక్షణ అధికారుల నిర్లక్ష్యంతో అస్తవ్యస్తంగా మారుతున్నాయి. మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్ లో ఏర్పాటుచేసిన మాడుగులపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఇందుకు నిదర్శనం అంటున్నారు ఎస్ఎఫ్ఐ నాయకులు. ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం పాఠశాలను పరిశీలించి, విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 గంటలకు పెట్టాల్సిన అల్పాహారం 10:45కు పెడుతున్నారని,9,10వ తిరగతి విద్యార్థినులతో చపాతీలు చేయిస్తున్నారని ఆరోపించారు. పాఠశాల ప్రత్యేక అధికారిణి రెగ్యులర్ గా విధులకు రాకపోగా, సంతకం పెట్టి డీఈఓ ఆఫీస్ లో మీటింగ్ ఉందని చెప్పి వెళ్తున్నట్లు ఆరోపించారు. మెనూ ప్రకారం మటన్, చికెన్, గుడ్లు,పండ్లు,స్నాక్స్ అందించడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వర్కర్లు ఒకరిపై ఒకరు గొడవ పడొద్దు విద్యార్థుల ముందు తీవ్ర బూతులతో మాట్లాడుకుంటున్నారని, అయినప్పటికీ ఎస్ ఓ ఏ మాత్రం పట్టించుకోకుండా అంటీ ముఖ్య అంటూ వ్యవహరించడం దురదృష్టకరమన్నారు. ఒకవైపు జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేస్తున్నప్పటికీ, కొందరు అధికారుల తీరు మార్చుకోవటం లేదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయి విచారణ జరిపి చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు వీరన్న నాయక్, మండల కార్యదర్శి మణి, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్య యూత్ అసోసియేషన్ గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించిన మజీద్ బాబా

**భువనగిరి,సెప్టెంబర్ 7**





(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం 26వ వార్డు లోని బహార్ పేట్ లో సూర్య యూత్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేడు అట్టి గణనాథుని,యొక్కనిమజ్జన శోభాయాత్ర కార్యక్రమాన్ని క్రిస్టల్ టౌన్షిప్ చైర్మన్ ఎంఏ మజీద్ బాబా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో సూర్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 20 25,సంవత్సరాలుగా ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తు న్నటువంటిగణేశుని యొక్క ఉత్సవాలలో భాగంగా ప్రతి, సంవత్సరం ఏదో ఒక వినూత్న రీతిలో నవరాత్రులు పూజలు జరుపుకొని అసోసియేషన్ సభ్యులు, ఉపవాస దీక్షలతో నియమ నిబంధనలతో గణనాధుని నవరాత్రులు జరుపుకుం టారని,నవరాత్రులు ముగిసిన అనంతరం,నిమజ్జన శోభాయాత్ర ప్రారంభిస్తూ ఈ యొక్క శోభాయాత్రలో ప్రతి సంవత్సరం భక్తులను అలరించే,విధంగా ఏదో ఒక వినూత్న రీతిలో కార్యక్రమాన్ని ఏర్పాటు,చేసుకొని మద్యం సేవించకుండా మహిళా మణులతో పాటు పిల్లలు యువకులు,స్వచ్ఛందంగా వారు భక్తి పాటలతోనృత్యాలు చేస్తూ అందరినీ అలరించే విధంగా నిమజ్జన కార్యక్ర మాన్ని నిర్వహించడం చాలా మంచి ఉద్దేశం అని రాబోవు, కాలంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యా లతో ఉండాలని సూర్య, సభ్యులు ప్రత్యేక మైనటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# యూనియన్ పోరాట ఫలితమే ఇన్సూరెన్స్ పై జిఎస్టి రద్దు

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

## డివిజన్ కార్యదర్శి డి రఘు




**కోదాడ టౌన్, సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):**

ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ పోరాట ఫలితమే వ్యక్తిగత జీవిత, ఆరోగ్య భీమాలపై ప్రభుత్వం జిఎస్టి రద్దు చేసిందని ఆ యూనియన్ డివిజన్ కార్యదర్శి డి రఘు పేర్కొన్నారు. ఆదివారం కోదాడ ఎల్ఐసి కార్యాలయంలో జరిగిన కోదాడ, సూర్యాపేట బ్రాంచ్ ల యూనియన్ సంయుక్త సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సంస్థలో నూతన ఉద్యోగాల నియామకలను వెంటనే చేపట్టడంతోపాటు, 1996 బ్యాచ్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పూనరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పి బాలస్వామి, డివిజన్ నాయకులు జావిద్, కోదాడ సూర్యాపేట బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు విజయ శంకర్ కన్నయ్య, మోషన్ సింగ్, ప్రభాకర్, సువర్ణ రాణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ పై దాడి అమానుషం

## కానిస్టేబుల్ పై దాడి చేసిన వారిని శిక్షించాలి



**కోదాడ టౌన్,సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):**

కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఓరుగంటి నరేష్ గౌడ్ పై కొందరు దుండగులు దాడి చేసి తీవ్రంగా గాయపరచరడాన్ని కోదాడ డివిజన్ గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మండవ ఉపేందర్ ప్రధాన కార్యదర్శి కొండా శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. ఆదివారం స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నరేష్ ని పరామర్శించి దాడి ఏ విధంగా జరిగిందో అడిగి తెలుసుకున్నారు. ఇట్టి చర్య హేయమైనదని బాధితునకు వెంటనే న్యాయం చేయాలని సంబంధిత అధికారులను కోరారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

**జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న రఘువర్ధన్ రావు**

నాంపల్లి,సెప్టెంబర్,07(ప్రజాజ్యోతి):మండలంలోని రేఖ్యాతండా పాఠశాల ఉపాధ్యాయులు ఎం రఘువర్ధన్ రావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఉపాధ్యాయ దినోత్సవం నాడు అందుకున్నాడు. ఉపాధ్యాయ వృత్తిలో విశిష్ట సేవలందించినందుకు గాను ప్రభుత్వం గుర్తించి ఈ అవార్డు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాలు రఘువర్ధన్ రావుకు అభినందనలు తెలిపారు.



# నడి రోడ్డుపై వేసిన షెడ్డును వెంటనే తొలగించాలి

## సామాజిక కార్యకర్తకొడారి వెంకటేష్

**భువనగిరి,సెప్టెంబర్ 7**

(ప్రజాజ్యోతి) భువనగిరి పట్టణం లోని 27వ వార్డు మీనానగర్ లో నడి రోడ్డును బ్లాక్ చేసి వేసిన షెడ్డును తొలగించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సామాజిక కార్యకర్త వెంకటేష్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వినాయక ఉత్సవాల కోసం ఏర్పాటు చేసిన షెడ్డు నడి రోడ్డుపై ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ఉందని , అట్టి షెడ్డును దసరా ఉత్సవాలు ముగిసే వరకు కూడా తీయకపోవడం దారుణమన్నారు. షెడ్డును తొలగించకుండా (దాదాపు నెల రోజులపాటు) ఉండడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఆయన అన్నారు. అదే విధంగా పట్టణంలో ఎక్కడైనా అక్రమంగా షెడ్డులను ఏర్పాటు చేసినచో వాటిని వెంటనే తొలగించాలని ఆయన కోరారు. ప్రజలకు నిత్యం ఉపయోగపడే ఆసుపత్రి, దుకాణాలు, రైతు బజార్ , పాఠశాల లకు వెళ్ళే దారిలో ఉంటే వాటిని కూడా తొలగించాలని ఆయన కోరారు. ముఖ్యంగా ఇరవై ఏడో వార్డులో షెడ్డు ను మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారులు చొరవ తీసుకొని వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేసారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

## యునైటెడ్ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో రక్తదానం

**కోదాడ టౌన్,సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):**

కోదాడ యునైటెడ్ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీని ఆదివారం కోదాడ పట్టణంలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకొని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో 100 మంది పాల్గొనగా ఖమ్మంలోని నోవా కేర్ బ్లడ్ బ్యాంకు కు అందించారు. తల్లి జన్మనిస్తుందని రక్తదాత పునర్జన్మను ఇస్తాడన్నారు. మానవ రక్తాన్ని మించిన ప్రత్యానమయం లేదని రక్తాన్ని ఉత్పత్తి చేయలేమని రక్తదాతలే ప్రాణదాతలు అన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ముస్లిం యూత్ నాయకులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మేరీమాత జన్మదిన వేడుక

### -మేరీమాత జీవితం విశ్వాసానికి త్యాగానికి ప్రతీక

### -విచారణ గురువు ఫాదర్ సాగర్ రాజు





**హుజూర్ నగర్ సెప్టెంబర్ 7( ప్రజా జ్యోతి)**

మేరీ మాత జననం సమస్త మానవాళి కృప,స్వచ్ఛత,ఆశకు చిహ్నంగా నడుస్తుందని,క్రీస్తుని ప్రపంచంలోకి తీసుకురావడానికి ఆమె జీవితం త్యాగానికి విశ్వాసానికి ప్రత్యేకగా నిలుస్తుందని, విచారణ గురువులు ఫాదర్ వేముల సాగర్ రాజు తెలిపారు. ఆదివారం పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చిలో మేరీ మాత జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.క్యాథలిక్ విశ్వాసులు కొవ్వొత్తులతో, పూల మాలతో మేరీమాత స్వరూపాన్ని ఆరాధించారు.ఈ సందర్భంగా ఫాదర్ సాగర్ రాజు మేరీ మాత జనన వృత్తాంతాన్ని గురించి తెలియజేస్తూ లోక రక్షకుడు క్రీస్తు తల్లిగా,అందరి ఆధ్యాత్మిక తల్లిగా అత్యంత పవిత్రమైనదిగా జన్మించిందని అన్నారు. అనంతరం దివ్య పూజా బలి సమర్పణ గావించి,దివ్య సత్ప్రసాదాన్ని భక్తులకు అందించారు.కార్యక్రమంలో సిస్టర్స్ అనిత,సుందరి,పుష్ప,బాల సుందరమ్మఅధిక సంఖ్యలో క్యాథలిక్ విశ్వాసులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నాంపల్లి, సెప్టెంబర్,07(ప్రజా జ్యోతి):మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల ఉపాధ్యక్షులు పల్లెటి వెంకటయ్య కు, ప్రాథమిక పాఠశాల నాంపల్లి ఉపాధ్యాయురాలు కొండమీది కృష్ణవేణి, ఆదర్శ పాఠశాల పెద్దాపురం శంకర్ కు మరియు ప్రాథమిక పాఠశాల చిట్టెంపాడుప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి లకు జిల్లా స్థాయి ఉపాధ్యాయ అవార్డు లభించడం అభినందనీయమని జిల్లా కార్యదర్శి గేర నరసింహ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో విద్యావ్యవస్థను పటిష్టం చేయడంలో యు.టి.ఎఫ్ కీలక పాత్ర వహిస్తుందని, అధ్యాయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు పోతుందని, జిల్లా స్థాయి ఉపాధ్యాయ అవార్డు నలుగురికి రావడం వారు పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయడమే ప్రధాన కారణమని వారన్నారు.పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం, వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రముఖమైన పాత్ర పోషించి వారు పనిచేస్తున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జింకల సత్యనారాయణ, కస్పరాజు వెంకన్న మరియు పూర్వ అధ్యక్షులు సిలువేరు నారాయణ పాల్గొన్నారు.

# నిర్వహణ లోపంతో... “నిరుపయోగంగా ఓపెన్ జిమ్”

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 07 (ప్రజాజ్యోతి)**



ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వేల రూపాయలు వెచ్చించి జిమ్లకు వెళ్లలేని మధ్యతరగతి వారికోసం ఓపెన్ జిమ్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆలోచన మంచిదైనా నిర్వహణ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. భూదాన్ పోచంపల్లి మండలంలోని పీలయపల్లి గ్రామంలో బొంద్దల గడ్డలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రజలకు అనుకూలంగా లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. ఇక్కడ వ్యాయామం చేసుకునేందుకు అనువుగా లేకున్నా ఈ స్థలాన్ని ఎంపిక చేయడంతో ఇక్కడికి వచ్చేందుకు స్థానికులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. కావున అధికారులు వెంటనే స్పందించి వేరే స్థలంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యానికి సహకరించాలని పలువురు కోరుతున్నారు.

# అపోహలు,ఆందోళన వీడండి... ప్రతి రైతుకు యూరియా అందిస్తాం ..! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

### వ్యవసాయ అధికారులతో ప్రత్యేక సమీక్ష





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 07,( ప్రజాజ్యోతి ):**

ప్రతి రైతుకి సరిపడా యూరియా అందిస్తామని, ఆందోళన వద్దని, ప్రతిపక్షాలు చేస్తున్న అపోహలు నమ్మవద్దన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). ఆదివారం వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఇబ్బంది పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం యూరియా సరఫరా లో కొరత పెట్టిందన్నారు. ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఆ కుట్రలను తిప్పికొట్టే విధంగా ప్రణాళిక ప్రకారం యూరియా ప్రతి రైతుకు అందజేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. తరచూ తనిఖీలు నిర్వహిస్తూ యూరియా బ్లాక్ మార్కెట్, దళారీలకు అందకుండా చర్యలు చేపట్టాలన్నారు. కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అని, రైతుల పక్షాన ఉండి రైతులకు అండగా ఉంటామని ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఇంచార్జ్ ఎ డి ఎ సైదా నాయక్, పలు మండలాల వ్యవసాయ అధికారులు, ఏ ఈ ఓ లు, సీఈఓ లు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలి...!

### - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్ వినతి



మిర్యాలగూడ, సెప్టెంబర్ 07,(ప్రజాజ్యోతి): గత ఆరు నెలలుగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మోడల్ స్కూల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు చెల్లించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారికి జీతాలు చెల్లించి ఆదుకోవాలని ఆదివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. తక్కువ జీతంతో ఎక్కువపనిచేస్తున్నటువంటి ఇలాంటి ఉద్యోగస్తులకు కూడా ఇలా ఆరు నెలల జీతాలు ఆపుకుంటే వారి కనీస ా అనిఅన్నారు.మధ్యతరగతి, సామాన్య కుటుంబాల కు చెందిన వారే ఎక్కువగా ఔట్సోర్సింగ్ ఉద్యోగాల్లో చేరుతారని వారిని ఇలా ఇబ్బందులకు గురి చేయటం తగదన్నారు. వెంటనే ప్రభుత్వం పెద్ద మనసుతో వారి జీతాలు విడుదల చేయాలని కోరారు.

## భక్తి నాదాలతో ఘనంగా చిన్నారుల గణేష్ శోభాయాత్ర

ఆత్మకూర్ ం సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి) ొమండలంలోని పారుపల్లి గ్రామంలో గణేష్ శోభాయాత్ర ను ఘనంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం చిన్నారులు గణేశు ని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, గణేశుని లడ్డు, చెల్లా వేలంపాట నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకలకు కొలువుదీరినా బొజ్జ గణపయ్య నవరాత్రులు పూజలందుకున్న గణ నాథుడు శుక్రవారం రాత్రి బొజ్జ గణపయ్య శోభాయాత్రను డ్రెస్ కోడ్ ధరించి భక్తి శ్రద్ధలతో డబ్బు సప్పులతో గణపయ్య ను చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు చిన్నారులు మణి సాయి అరుణ్, షహన్ అక్షిత్, తిరుమలేష్, మహాలక్ష్మి, వైష్ణవి, అని వర్షిని ,తదితరులు పాల్గొన్నారు.



# బుద్ధవనం సందర్శించిన రూరల్ డెవలప్మెంట్ అండ్ హెరిటేజ్ బృందం

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి**



నాగార్జునసాగర్ లోని బుద్ధ వనాన్ని ఇండియన్ ట్రస్ట్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ అండ్ హెరిటేజ్ బృందం ఆదివారం బుద్ధవనం సందర్శించి పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కల్చరల్ డైరెక్టర్ రేగుళ్ల మల్లికార్జున రావు ఆధ్వర్యంలో ఢిల్లీకి చెందిన నిపుణులతో సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ వనంలోని బుద్ధ చరితవనం,జాతకవనం,ధ్యానవనం,స్థూప వనాలను సందర్శించి మహాస్థూపంలోని అంతర్భాగంలో ఉన్న ధ్యాన మందిరాన్ని సందర్శించారు. వీరికి బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రులు బుద్ధవనం వివరాలను తెలియజేసే వీడియోను వీక్షింప చేసి బుద్ధ వనం వివరాలను తెలియజేశారు. అనంతరం పంచశీల కండువాళతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కల్చరల్ డైరెక్టర్ రేగుల మల్లికార్జునరావు మాట్లాడుతూ గ్రామీణ వారసత్వం మరియు అభివృద్ధి కోసం భారతీయ ట్రస్ట్ సంస్థ నాగార్జునసాగర్ లో బుద్ధిజం అకాడమీ స్థాపించడానికి విజయపురి సౌత్ లోని అవసరమైన స్థల పరిశీలన చేసామన్నారు. ఈ సంస్థ గ్రామీణ సంప్రదాయాలు,సంస్కృతులను పరిరక్షించడంతో పాటు,ఆ సంరక్షణను గ్రామీణ ప్రాంతాల స్థిరమైన ఆర్థిక అభివృద్ధికి అనుసంధానించడంపై దృష్టి సారిస్తుందని తెలిపారు. అంతేకాకుండా స్థానిక యువతకు కావలసిన నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సంస్థ చేపట్టబోయే నిర్మాణాలపై పర్యాటకశాఖ సంబంధించిన అందుబాటులో ఉన్న స్థలాలను ఆదివారం పరిశీలించడం జరిగిందన్నారు. స్థల పరిశీలన చేసిన బృందంతో ఇండియన్ ట్రస్ట్ ఫర్ రూరల్ హెరిటేజ్ అండ్ డెవలప్మెంట్,ఢిల్లీ సంస్థకు చెందిన వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఏజీకే మీనన్ తో పాటు వారి బృంద సభ్యులు ప్రీతి, పల్నాడు జిల్లా. పర్యాటక శాఖ అధికారి నాయుడమ్మ పాల్గొన్నారు

# మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం మూసివేత



**మఠంపల్లి సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము ఆదివారము చంద్ర గ్రహణము ఉన్న సందర్భముగా శ్రీ స్వామి వారికి, మధ్యాహ్నం గం?12.00లకు మహర్నివేదన చేసిన తదుపరి దేవాలయము ద్వార బంధనము జరుగును. తదుపరి సోమవారము సంప్రోక్షణ అనంతరం, ఉదయం గం।।10-00ల నుండి యధావిధిగా భక్తులకు దర్శనములు మరియు పూజలు నిర్వహించబడును. సోమ,మంగళవారాలు సేవలు అనగా నిత్యకళ్యాణము,వాహన సేవలు మొదలగునవి నిలుపుదల చేయనైనది అని ఆలయ అధికారులు తెలిపారు.

# పానగల్ శోభయాత్రలో ఘర్షణ

## గణపతి నిమజ్జనంలో కొట్టుకున్న యువకులు, మహిళలు

## ఇరు అదుపు చేసిన పోలీసులు

**నల్గొండ సెప్టెంబర్ 7(ప్రజా జ్యోతి)**

నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత తీవ్రమైన ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. పానగల్‌లోని వినాయక నిమజ్జనం శోభాయాత్రలో ఘర్షణ వాతావరణం తెలెత్తింది. 50 మందికి పైగా యువకులు, మహిళలు రెండు వర్గాలుగా విడిపోయి కర్రలు, రాళ్లతో దాడులు చేసుకున్నారు. ఘటనా స్థలిలో ఒక్కడే కానిస్టేబుల్ ఉండటం, ఇరువర్గాలను అదుపు చేయడం సాధ్య పడకపోవడంతో, డీఎస్పీ శివరాంరెడ్డికి సమాచారం అందించారు. వెంటనే ఆయన టూ టౌన్ ఎస్ఐ సైదులుతో కలిసి నిమిషాల వ్యవధిలో పానగల్‌కు చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. అయినా సాధ్యం కాకపోవడంతో, నిమజ్జనం బందోబస్తు విధులు నిర్వహిస్తున్న వన్ టౌన్ సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్, శాలిగౌరారం సీఐ కొండల్ రెడ్డి, ఎస్సై సైదులు, సిబ్బందితో అక్కడికి చేరుకుని అక్క డున్న వారిని పంపించేశారు. కొద్దిసేపు ఉద్రిక్తత నడుమ లాఠీచార్జి చేయాల్సిన పరిస్థితి ఏర్ప డి ంది. పోలీసులు సరైన సమయానికి వచ్చి ఘర్ష ణ వాతావరణాన్ని కంట్రోల్ చేయక పోతే ప్రాణ నష్టం సంభవించేదని స్థానిక ప్రజలు పేర్కొన్నారు.



# ఇండియన్ నేవీలో ఉద్యోగం సాధించిన యువకుడు

**గరిడేపల్లి,సెప్టెంబర్ 07,(ప్రజా జ్యోతి):**

గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన 19 సంవత్సరాల యువకుడు దినేష్ రెడ్డి ఇండియన్ నేవీలో ఉద్యోగం సాధించాడు. దినేష్ రెడ్డి నల్గొండ పట్టణంలోని రామయ్య డిఫెన్స్ అకాడమీలో ఇంటర్ చదువుతూ డిఫెన్స్ పై కోచింగ్ తీసుకున్నారు. ఇంటర్ పూర్తి చేసిన అనంతరం గత మే నెలలో ఆల్ ఇండియా నేవీ ఎస్ ఎస్ ఆర్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షలో పాల్గొనగా ఆగస్టు నెలలో వచ్చిన ఫలితాల్లో దినేష్ రెడ్డి సీనియర్ సెకండరీ రిక్రూట్ అయ్యారు. దినేష్ రెడ్డి మధ్య తరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి. అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నారాయణ సైదిరెడ్డి రజిత కుమారుడైన దినేష్ రెడ్డి నేవీలో ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఒడిస్సా లోని ఐ ఎన్ ఎస్ చిలకలు ఈనెల 16వ తేదీన రిపోర్ట్ చేయాల్సి ఉందని దినేష్ రెడ్డి తెలిపారు. ఆయన ఎంపిక పట్ల రామయ్య డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ రామయ్య, శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్, మాజీ సర్పంచ్ చిలుక కాశయ్య, గ్రామ పెద్దలు, గ్రామస్తులు బంధువులు దినేష్ రెడ్డిని అభినందిస్తూ ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామయ్య డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ రామయ్య మాట్లాడుతూ డిఫెన్స్ అకాడమీ నుంచి ప్రతి ఏడాది అత్యధిక సంఖ్యలో ఇండియన్ నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ లలో ఎంపిక అవుతున్నట్లు తెలిపారు. డిఫెన్స్ అకాడమీలో ఒక సంవత్సరం జాబ్ కోర్స్ ఎంచుకున్న ప్రతి ఒక్కరికి జాబ్ గ్యారంటీ ఉంటుందన్నారు. ఇండియన్ నేవీ కి ఎంపికైన దినేష్ రెడ్డి తన పడిన కష్టానికి ఫలితం సాధించారని అతని కష్టానికి తల్లిదండ్రులు ఎంతో సహకారాన్ని అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా దినేష్ రెడ్డిని ప్రత్యేకంగా ఆయన అభినందించారు.



# అండర్పాస్ బ్రిడ్జి నిర్మించాలి -పందిరి నాగిరెడ్డి

**మునగాల సెప్టెంబర్ 7 (ప్రజా జ్యోతి):-**

ఆదివారం ముకుందాపురం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎగలసగని పేట గ్రామానికి చెందిన నడిగూడెం మాజీ సింగిల్ విండో డైరెక్టర్ సేవ్య పార్థివ దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవ్య మృతి చెందడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అన్నారు. అదేవిధంగా సేవ్య చనిపోయిన ప్రదేశంలో ఇప్పటివరకు సుమారు 40 మంది ప్రాణాలు కోల్పోయారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అండర్పాస్ బ్రిడ్జి నిర్మించి ప్రజల ప్రాణాలు కాపాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈవో ఎస్ఎస్ రావు, పలువురు బంధువులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.



# యూరియా కొరతను నివారించాలి

వలిగొండ సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి ప్రతినిధి)




ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై వివక్షతో రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయక రైతులను ఇబ్బందిపాలు చేస్తుందని కేంద్ర ప్రభుత్వం వెంటనే రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని అన్నారు. ఎరువుల డీలర్లు యూరియా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను నిండా ముంచుతూ డీలర్లు సొమ్ము చేసుకుంటున్నారు. అధిక ధరలకు అమ్మే డీలర్లపై వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం యూరియా సరఫరాపై నిర్లక్ష్యంతో నేడు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని అన్నారు.అధికారులు వెంటనే స్పందించి సొసైటీల ద్వారా యూరియా సరఫరా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలగోని సత్యనారాయణ, చెడె చంద్రయ్య,బోడ సుదర్శన్, సలిగంజి వీరస్వామి,ఎల్లంకి మహేష్,ఎలగందుల అంజయ్య,పోలేపాక యాదయ్య, సాల్వాద్రి రవీందర్, బోడిగ సుదర్శన్,బాలగోని సత్యనారాయణ, కట్ల యాదగిరి, పులిపలుపుల మల్లేశం, సుద్దాల సాయికుమార్, అంబటి అంజయ్య, బత్తుల బిక్షపతి, చేగురు పాపయ్య, కొయ్యూరు రాములు, భీమ గాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబీకులకు ఆర్థిక సాయం



నాంపల్లి, సెప్టెంబర్ ,08(ప్రజా జ్యోతి)

:మండల పరిధిలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన తల్లోజు ధనయ్య చారి, లక్ష్మణాపురం కి చెందిన దేవ లలితమ్మ ఇరువురు ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల మాజీ రైతుబంధు సమితి అధ్యక్షుడు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి మృతుల పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఇరువురి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం చెరో రూ.10పదివేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.వీరితో పాటు మాజీ ఎంపిటిసి బెక్కం రమేష్, మాజీ ఉప సర్పంచ్ చెవుల రఘుమారెడ్డి, ఆవుల వెంకటయ్య,నలుపు వెంకటేశ్వర్లు,గడ్డి పుల్లయ్య తదితరులు ఉన్నారు.

# దేవాలయ నిర్మాణానికి కమిటీ ఏర్పాటు



మునగాల సెప్టెంబర్ 07 (ప్రజా జ్యోతి):-

మునగాల మండలం తాడువాయి గ్రామంలోనీ శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి దేవాలయం ప్రాంగణంలో నూతన దేవాలయ నిర్మాణం గురించి గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి గ్రామ పెద్దలు వివిధ కులాలకు సంబంధించిన పెద్దలు హాజరయ్యారు. దేవాలయ నిర్మాణ కమిటీ ఏర్పాట చేయుట గురించి ప్రతి ఒక్కరు వారి వారి అభిప్రాయాలు తెలియజేసిన మీదట నిర్మాణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ భగవంతుని ఆశీస్సులతో ఈ కమిటీ నిర్మాణం కోసం ముందుండి పని చేయాలని ఆలయ అర్చకులు వారణాసి సత్యనారాయణ నిర్మాణ కమిటీ సభ్యులను కోరారు.

## జీఎస్టీ తగ్గించిన ప్రధాని మోడీకి పాలాభిషేకం

సంస్థాన్ నారాయణపురం,

సెప్టెంబర్ 07, (ప్రజాజ్యోతి) : జీఎస్టీ ని తగ్గించి దేశ ప్రజలకు ప్రధాని మోడీ పెద్ద కానుకను అందజేశారని బిజెపి మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆదివారం ప్రధాని మోడీ చిత్రపటానికి బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీఎస్టీ ని తగ్గించడం ద్వారా దేశ ప్రజలకు దసరా దీపావళి ధమాకాలను అందజేశారన్నారు. అనేక వస్తువుల రేట్లు తగ్గడం వలన ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. కార్లు టీవీలు ఎలక్ట్రానిక్స్ వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతున్నాయి అన్నారు.

# దుప్పల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మంగమ్మ

వలిగొండ సెప్టెంబర్ 07(ప్రజాజ్యోతి ప్రతినిధి)



మండలంలోని దుప్పల్లికి చెందిన బొమ్మగోని మంగమ్మను గ్రామ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా నియమించి వారికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ చేతులమీదుగా నియామక పత్రం ఆదివారం అందజేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో భీసు వెంకటయ్య, పలుసం స్వామీ, ఎర్ర నర్సయ్య, దేశపాక పాపయ్య, ఎర్ర లక్ష్మి, పలుసం లావణ్య, ఎర్ర నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పది అడుగుల కొండచిలువ హతం

నిడమానూరు, సెప్టెంబర్ 07(ప్రజా జ్యోతి):

10అడుగుల చిలువ గ్రామస్థులు హతమార్చిన సంఘటన నిడమనూరు మండలంలోని రాజన్నగూడెం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులోని చెక్ డ్యాం వద్ద గ్రామస్థులు ఆదివారం కావడంతో చేపలు కోసం వలను విసరడంతో ఆవలలో చేపలకు బదులు సుమారు పది అడుగుల ఎత్తు కలిగిన కొండ చిలువ వలకు చిక్కుకుంది.వలను బయటకు ఎంతలాగినా తూకం ఎక్కువ మొత్తంలో ఉండడంతో గ్రామస్థులు వలలో చిక్కుకోని కొండచిలువ చూసి స్థానికులు ఆందోళన చెందుతున్నారు.వెంటనే వలలో చిక్కుకున్న కొండ చిలువ ను వల నుంచి తప్పించి దానిని హతమార్చడంత స్థానిక ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.



# జిల్లా ఉత్తమ గెజిటెడ్ హెచ్ఎంగా పురుషోత్తమ రావు

ౢ అనంతగిరి సెప్టెంబర్ 7 ప్రజాజ్యోతి:



అనంతగిరి మండలం శాంతినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ గెజిటెడ్ హెచ్ఎం సీహెచ్ పురుషోత్తమరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక అయ్యారు. గణిత ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యా యుడిగా, స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్గా వృత్తి పట్ల నిబద్ధతతో అంకితభావంతో పనిచేస్తున్న పురుషోత్తమరావు సేవలను జిల్లా అధికారులు గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పురుషోత్తమరావును పలువురు అభినందించారు.

## ఉత్తమ ఉపాధ్యాయునిగా ఒక్క వంతుల భరత్ బాబు

మునగాల సెప్టెంబర్ 7 జ్యోతి):-



మునగాల మండలం జగన్నాధపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్ గా పని చేస్తున్న ఒక్కవంతుల భరత్ బాబు 2025 సంవత్సరానికి గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం జరిగిందని మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు తెలిపారు. గత 23 సంవత్సరాలుగా విద్యాభివృద్ధికి, పాఠశాలల అభివృద్ధికి, పిల్లల ఉన్నత చదువులకి, తన వంతు సహకారాలు వృత్తిపట్ల నిబద్ధత అంకిత భావంతో పనిచేయడం తద్వారా సామాజిక సేవ బోధనాపకరణాల ద్వారా పద్ధతిలో బోధన కావించడం వల్ల మండల విద్యాధికారులు ,జిల్లా విద్యాధికారులు భరత్ బాబును ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.